
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సోమవారం 14, ఏప్రిల్ 2025




## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
-ఏప్రిల్ 16 న యూ.జి.డి., ట్యాంక్ బండ్ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష
-జాలిముడి ప్రాజెక్టు సోర్స్ త్రాగునీటి సరఫరాకు వినియోగించాలి
-సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్ వినియోగంలోకి తేవాలి
-మధిరలో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించిన డిప్యూటీ సిఎం




2 లో..

# అకాల వర్షం... అపార నష్టం

- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం
- తడిసిన ధాన్యం, మిర్చి
- నేల రాలిన మామిడి కాయలు




2 లో..


**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 13:**
ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి ఎ పెద్ద ఎత్తున గాలిదుమారంతో భారీ వడగళ్ల వాన కురిసింది. ఖమ్మం నగరంలో దాదాపు అర్ధగంట సేపు వడగళ్లవాన పడింది. రాత్రి ఏడున్నర గంటల సమయంలో ఒక్కసారి వాతావరణం చల్లబడి, ఉరుములు,మెరుపులతో పెద్ద ఎత్తున వడగళ్ల వాన పడింది. ఖమ్మం నగరంతోపాటు కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా అకాల వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో, పంటపొలాల్లో కోసి ఉంచిన వరి తడిసి, భారీగానే నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

## వివాహేతర సంబంధంతో భర్తను హత్య చేసేందుకు కుట్ర...

-హత్య చేయించేందుకు 20 లక్షల సుపారీ... అడ్వాన్స్ గా 5 లక్షలు...
-5 గురు నిందుతులు అరెస్ట్ ..రిమాండ్ కు తరలింపు...
-ఆయుధాలు, 90 వేల నగదు, 5 సెల్ ఫోన్స్ క్రెటా టి ఎస్ 04 ఈ హెచ్ 5679 కారు స్వాధీనం....
-కేసు వివరాలు వెల్లడించిన ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్..భానుప్రకాశ్..



6 లో..



## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



2 లో..

## ఏజెన్సీ వైద్య సేవల పై జిల్లా యంత్రాంగం
# స్పెషల్ ఫోకస్



-తీరిన వైద్యుల కొరత
-మారుమూల ప్రాంతాలకు విస్తరించిన స్పెషాలిటీ వైద్యసేవలు
- పెరిగిన ప్రసవాలు, ఇతర స్పెషాలిటీ సేవలు
-తీరిన డయాలసిస్ రోగుల పాట్లు
-మందులు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
-వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు
-అధికారుల చొరవ పై హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు
-వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు
-డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్,
ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

# ఏజెన్సీ వైద్య సేవల పై జిల్లా యంత్రాంగం స్పెషల్ ఫోకస్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అధికారుల సమన్వయంతో వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి, మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు.

**–తీరిన స్పెషలిస్ట్ వైద్యుల కొరత :**

ప్రసూతి వైద్యులు, స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల మరియు భద్రాచలం వంటి ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానిగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు మరియు ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు.

**–తీరిన డయాలసిస్ రోగుల పాట్లు :**

గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం, చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల పాట్లు తప్పించినట్లు అయింది.చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యుల చిత్తశుద్ధికి నిదర్శనం.

**–ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు :**

ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు తో రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

**విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత :**

విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు, రక్త పరీక్షల కొరకు కావలసిన రీ–ఏజెంట్స్ కొరకు సుమారు 90 లక్షల రూపాయలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారు.

–మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రుల భవంతులు :

ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్, చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు జరగనున్నాయి.

**–వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు :**

జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఫ్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు, ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం

**డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్, ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన కలెక్టర్ :**

ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్ అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ అభినందించారు. మరింత బాధ్యతలతో కొనసాగించాలని వారు కోరారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ –13:**



నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉప ముఖ్య మంత్రి , తన క్యాంపు కార్యాలయంలో మధిరలో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో 128 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు స్పష్టమైన షెడ్యూల్ తయారు చేసి, ఏప్రిల్ 16న హైదరాబాద్ లో జరిగే సమావేశంలో సమర్పించాలని తెలిపారు. యూ.జి.డి. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.మే నెల మొదటి వారంలో ఎట్టి పరిస్థితుల్లో పనులు ప్రారంభం కావాలని అన్నారు. మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరాకు సమీపంలో గల జాలిముడి ప్రాజెక్టు సోర్స్ గా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. జాలిముడి నుంచి మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరా అవసరమైన లైన్ వేయాలని, అనవసరంగా డబ్బులు వృథా చేయవద్దని అన్నారు.జాలి ముడి ప్రాజెక్టు నుంచి మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరాకు అవసరమైన మోటార్, ఇతర మరమ్మత్తు పనులు చేపట్టాలని, పట్టణానికి అవసరమైన త్రాగు నీటి సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.మధిర పట్టణంలో ట్యాంక్ బండ్ అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ఏప్రిల్ 16 న ఈ అంశంపై నీటి పారుదల శాఖ, టూరిజం, రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి హైదరాబాద్ కు రావాలని అన్నారు. మధిర పట్టణంలో ఉన్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్ ను వినియోగంలోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఎస్.ఈ. ఎన్. శ్రీనివాస్ రావు, మధిర మున్సిపాలిటీ డీఈఈ వై. నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరం ఉన్నత పాఠశాల లో.. పూర్వ విద్యార్థుల కలయిక

**–స్నేహానికి మించిన సంపద లేదు**

**–జిల్లా ముఖ్య ప్రణాళిక ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి లయన్ సంజీవరావు**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2006 – 07 బ్యాచ్ విద్యా సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాల లో ఆదివారం కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి లయన్ సంజీవరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్నేహానికి మించిన సంపద లేదని, బాల్యం నాటి స్నేహితులు , వారితో ఉన్న స్నేహం జీవితం లో ఎవ్వరూ మర్చిపోలేరన్నారు .ప్రతి తల్లిదండ్రి తన బిడ్డల పట్ల జాగ్రత్త కలిగి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఎడల మర్యాదగా నడుచుకొనుచు సమాజానికి మన వంతుగా సహాయ పడదాం అని అన్నారు ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు ప్రత్యేక అతిథి గా కొత్తగూడెం ప్రవీణ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ2010 కు ముందున్న ఆనాటి విద్యార్థులకు , 2010 కు తరువాత గల నేటి తరం విద్యార్థుల కు గల తేడాలను స్వభావాలను వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లల చదువు ల పైన ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే తగు సూచనలు సలహాలు ఇచ్చి వారి అభివృద్ధి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం పాఠశాల లో 2007 లో పనిచేసిన ఉపాధ్యాయులు లయన్ షేక్ దస్తగిరి, రామ కోటేశ్వర రావు, చందర్ రావు, ప్రభాకర్ రాజు, రవీలా దేవి, బాబూరావు లను ఘనంగా శాలువాలతో జ్ఞాపిక లతో ముఖ్య అతిధి సంజీవ రావు , ప్రవీణ్ రెడ్డి లు , పూర్వ విద్యారదులు కలసి సత్కరించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరీష్ , రాజేశ్వరి, సంజీవ్, ప్రేమ్, నరసింహ, హథీరాం, వెంకటేష్ , వినయ్ సాగర్, యేసు, సల్మా, గాయత్రి, సౌజన్య, స్రవంతి, మొత్తం గా 56 మంది విద్యార్థులు,రామవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, శంకర్ పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య అంత్యక్రియలో పాల్గొన్న లగడపాటి రమేష్ చంద్



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– వనజీవి పద్మశ్రీ రామయ్య అంత్యక్రియలో సామాజిక సేవకులు ప్రకృతి ప్రేమికుడు శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ పాల్గొని ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా లగడపాటి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని తన తుది శ్వాస వరకు పర్యావరణాన్ని కాపాడడంలో తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ మనమందరం ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మొక్కల రాజశేఖర్, వీరాచారి, కొండపల్లి రామకృష్ణ, ప్రవీణ్ , చిట్టి మల్ల చంద్రశేఖరచారీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలోని కేశవాపురం–జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

## అకాల వర్షం..... అపార నష్టం

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కల్లూరులో సాయంత్రం ఆరున్నర గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసినట్లుసమాచారం. అకాల వర్షానికి వరి, మిరప రైతులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కోసిన వరి ధాన్యం, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసింది. మిర్చి కూడా తడిసింది. వర్షం నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. అయినప్పటికీ పంట తడిసిపోవడంతో ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి, పండించిన పంట చేతికొచ్చి,అమ్ముకుందామనుకున్న సమయంలో కళ్లముందే పంట ఆగం కావడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఇదిలా ఉంటే సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు ప్రాంతాల్లో గాలి దుమారానికి మామిడి తోటలు కూడా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన గాలి.దుమారానికి పెద్ద ఎత్తున కాయ రాలి నష్టపోయిన మామిడి తోటలకు తాజాగా కురిసిన అకాల వర్షం మరింత నష్టం చేకూర్చిందంటున్నారు. చాలాచోట్ల వర్షానికి మామిడి కాయలు రాలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అకాల వర్షం వల్ల కల్లాల్లో ధాన్యం తడిసి నష్టం వాటిల్లిందంటున్నారు. ప్రభుత్వం స్పందించి, వెంటనే పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# అత్యంత వైభవంగా అంకమ్మ తల్లి తిరునాళ్ల

**-అమ్మవారిని దర్శించేందుకు పోటెత్తిన భక్తులు...**

**-కనుల పండువగా గోపయ్య తిరుపతమ్మ కళ్యాణం..**

**-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం..**





**అన్నపురెడ్డిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలోని గ్రామదేవతగా కొలువుదీరిన శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం ఆలయాల అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈనెల 8 నుంచి ప్రారంభమైన తిరునాళ్ల ఆదివారంతో ముగిసింది. చివరి రోజు ప్రభ బండి, అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె, గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన వితరణ కార్యక్రమాలు జరిగాయి. అగ్నిగుండ ప్రవేశం, బదిగొర్రె కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. భక్తుల కోరిన కోరికల తీరడంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. శనివారం రాత్రి నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం మొత్తం కోలాహలంగా మారింది. అమ్మవారిని బాలాజీ ఆలయ మాజీ చైర్మన్- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, భారతి దంపతులు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాత దారా పుల్లారావు కుటుంబీకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**-కనుల పండువగా గోపయ్య తిరుపతమ్మ కళ్యాణం:-**

శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపంలో గోపయ్య తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. కళ్యాణాన్ని శివాలయ అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ సాయి శర్మ సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు వేదమంత్రాల మంత్రోచ్ఛారణతో జరిపించారు కళ్యాణానికి కాళ్ళూరి వంశస్థులు కాళ్ళూరి శివరాజ్ బాబు కృష్ణప్రియ దంపతులు తలంబ్రాలు బియ్యాన్ని సమర్పించి కన్యాదాతలు వ్యవహరించారు.

**-ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం-**

5 రోజులపాటు జరిగిన అంకమ్మ తల్లి తిరునాళ్ల లో భాగంగా ఆదివారం నాడు ఆలయ ప్రాంగణంలో దాతల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# సామాన్యుడితో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

**-సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన దేవి ప్రసన్న**





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** సామాన్యుడితో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు. ఆదివారం పాల్వంచ వికలాంగుల కాలనీకి చెందిన నిరుపేద లబ్ధిదారు కల్లోజీ కుమారి ఇంట చేరుకొని వారింట ప్రభుత్వం అందించిన అందిస్తున్న సన్న బియ్యం తో కూడిన భోజనము చేసారు. భోజనం పెట్టిన లబ్ధిదారురాలు ఆడబిడ్డ కల్లోజి. కుమారికి మహిళా కాంగ్రెస్ తరపున బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం కొలువుతీరిన అతి తక్కువ కాలంలోనే ప్రజాభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సన్నబియ్యం పథకము అనేది చారిత్రాత్మకమైనటువంటి ఘట్టమన్నారు. ఏళ్ల తరబడి దొడ్డు బియ్యాన్ని తిని విసిగివేసారి పోయినటువంటి పేదలు ధనవంతులతో సమానంగా సన్న బియ్యం తినడం అనేది నిజంగా పేదవాడి కంటిలో సంతోషం కనిపిస్తుందన్నారు. ఆహార భద్రతను కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం సామాజిక సమానత్వం దిశగా అడుగులు వేస్తూ రాష్ట్రం ఆర్థిక సమస్యలతో నీ కొట్టుమిట్టాడుతున్న వాటిని అధిగమిస్తూ పేదవాడి కడుపు నింపే గొప్ప సంకల్పంగా సన్నబియ్యాన్ని పేదవానికి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ బోడ దివ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లో కళ్యాణి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, పాల్వంచ టౌన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ, లక్ష్మమ్మ అనసూర్య, చుంచుపల్లి మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్య శ్రీదేవి నాయక్, నాస్మిన్, సుజాత కీర్తి, సౌజన్య, నాగ, శనగ దీక్షిత, కుక్క మల్ల సౌందర్య, రెక్కల బేబీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి పైడిని సన్మానించిన సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఆలయ కమిటీ..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ )-** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి పోతురాజు స్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవంలో జిల్లా సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, దారా మల్లికార్జునరావు, జమేదారు బంజరు మాజీ సర్పంచ్ పాశం సుగుణా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపే లక్ష్యం

**-బలమైన క్యాడర్ కలిగిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ**

**-సభ్యత్వ కార్డులు పంపిణిలో తెదేపా జిల్లా నేత ఆరెం రామయ్య**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన నందమూరి తారక రామారావు అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కార్డులను తెదేపా జిల్లా సీనియర్ నాయకులు ఆరెం రామయ్య ఆదివారం అందించారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ 2023 తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ సహకారంతో అధికారంలోకి వచ్చిందని, అంతటి బలమైన క్యాడర్ ను కలిగి ఉండటం తెలుగుదేశం పార్టీకే సొంతమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా తరపున పోటీచేసిన అభ్యర్థులు గెలిచి తీరుతారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి ఆదరణ ఏమాత్రం తగ్గలేదని, క్షేత్రస్థాయిలో తాము పర్యటించిన సందర్భాల్లో పార్టీ అభిమానులు, కార్యకర్తలు చూపిన ఆదరణ మరువలేనిదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికను రూపొందిస్తున్నామని, ఆ దిశగా పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆరెం రామయ్య కోరారు. ఈ కార్యక్రమంలో చలమల గోవిందు, సాయిన్ని కృష్ణార్జునరావు, పెంటికల వీరబాబు, కళ్యాణం రమేష్, రోకటి నరసింహారావు (బాబు), గాదె శివాజీ, పొదిలి రామారావు, కోటం రాజు, ఇంజం ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుకుల కళాశాల వార్షికోత్సవం

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -**మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల- కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గురుకులం ప్రిన్సిపల్ టి బాల రాజు జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాల 1984లో ప్రారంభమైందని అప్పటినుండి గురుకులంలో ఎంతో మంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని, మన గురుకుల విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోధించిన చరిత్ర మన గురుకులానికి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రీ గురుకులానికి మన గురుకులం ఎంపికైందని . విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాలుగా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురుకులంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆహ్లాదంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ ఆంధ్రూస్ దేవాలయం లో మట్టల ఆదివారం వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ఉన్న సియస్ ఐసెయింట్ ఆంధ్రూస్ దేవాలయం లో ఆదివారం మట్టల ఆదివారం ఉత్సవం రెవ.అభిజిత్ భీమాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .క్రైస్తవ సహోదరులు స్త్రీలు, చిన్నారులు ఈత కొమ్మలు చేతబూని వాటిని రంగురంగుల పూలతో అలంకరించి హొసన్నా జయము జయము అని నినాదాలు చేస్తూ సెయింట్ ఆంధ్రూస్ దేవాలయం నుండీ ఊరేగింపు గా బయల్దేరి పోస్ట్ ఆఫీసు సెంటర్ చుట్టూ తిరిగి సెయింట్ ఆంధ్రూస్ దేవాలయం చేరుకొని దేవాలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో సెయింట్ ఆంధ్రూస్ దేవాలయం చైర్మన్ రెవ.అభిజిత్ భీమాల మాట్లాడుతూ మట్టల ఆదివారం విశిష్టత ను వివరించారు పామ్ సండే అంటే మట్టల ఆదివారం. ఇది క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఈ రోజు, యేసుక్రీస్తు జెరూసలేం నగరంలోకి తాటి కొమ్మలతో స్వాగతిస్తున్న ప్రజలతో ప్రవేశించిన దినం గుర్తు చేసుకుంటారు. ఇది పవిత్ర వారానికి, ఈస్టర్ ముందు వచ్చే ఆదివారానికి ప్రారంభం అవుతుంది. పవిత్ర వారం:పామ్ సండే పవిత్ర వారానికి, ఈస్టర్ ముందు వచ్చే వారం, ప్రారంభం. ఈ వారం యేసుక్రీస్తు మరణం, పునరుత్థానం గురించి గుర్తుచేసుకోవడానికి కేటాయించబడింది. పామ్ సండే ఒక వేడుకల సమయం. ఇది యేసుక్రీస్తు మరణం, పునరుత్థానం ద్వారా దేవుడు ప్రపంచాన్ని ఎలా రక్షించాడో అనే ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని తెలిపేరు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంధ్రూస్ దేవాలయం చైర్మన్ రెవ.అభిజిత్ భీమాల,రెవ. యోసోబు,రెవ. సుందరరావు,పాస్ట్రేట్ సెక్రటరీ గోరంట్ల వినయ్ కుమార్, కమిటీ సభ్యులు క్రైస్తవలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థూప ఆవిష్కరణ విజయవంతం చేయండి

**-న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి షేక్ ఉమర్**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 15వ తేదీన బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషా జ్ఞాపకార్థం నిర్మించుకున్న 55 అడుగుల స్థూపావిష్కరణ విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి షేక్ ఉమర్ పిలుపునిచ్చారు. ఆదివారం అయినా మండల పరిధిలోని బుచ్చన గూడెం గ్రామంలో న్యూడోమోక్రసీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం విప్లవ ఉద్యమంలో పనిచేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు రాష్ట్ర నాయకుడు ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషాన్న కార్మికుల హక్కుల కోసం తన వంతు పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాల్లో పోరాటాలకు నాయకత్వం వహిస్తూ పార్టీ ఐక్యతను పెంపొందించిన ఆయన కరోనా వల్ల చనిపోయాడు, ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ స్థూపాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు స్థూపావిష్కరణలో పాల్గొనాలన్నారు. అనంతరం ఆయన కార్యకర్తలతో స్థూప ఆవిష్కరణకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ నాయకులు మారుతి రాఘవులు, నాయకులు కొండ్రు విజయ్, గడ్డం కృష్ణయ్య, నాగేంద్రబాబు, రామారావు, రాజు, ముత్తమ్మ, విజయ , మంగమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**-గ్రామ పురవీధుల్లో క్రైస్తవులు మట్టలతో ప్రదర్శన.**



**ఆళ్ళపల్లి సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ మిషన్ (ఆర్సియం), దక్షిణ ఇండియా సంఘం (సియస్ఐ) చర్చిల ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు, విశ్వాసులు మ్రానికొమ్మల (మట్టల) ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపుడి ఏసుపాదం, ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబులు తెలిపారు. గ్రామ పురవీదులలో ప్రదర్శన ఊరేగింపు కార్యక్రమాల అనంతరం ఫాదర్ యాకోబు, పాస్టర్ ఏసుపాదంలు మాట్లాడుతూ.. మార్చి 2 నుండి శ్రమల, ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయని, మట్టల ఆదివారం రోజున క్రీస్తు ప్రభువును దావీదు తనయుడుగా, యూదులరాజుగా హొసన్నా, హొసన్నా, జయం జయం అంటూ కొబ్బరి, ఈత మట్టలను చేతబూని ఊరేగింపుగా పురవీధుల గుండా మేళతాలలతో క్రీస్తు ప్రభువును మెరుషలేము దేవాలయానికి ఆహ్వానించిన రోజు, మట్టల ఆదివారం వేడుకను జరుపుకుంటామని తెలిపారు. సాతానుపై క్రీస్తు ప్రభువు విజయం సాధించారని, విజయానికి సూచనగా కొబ్బరి, మట్టలతో బహిరంగంగా ఊరేగింపులు నిర్వహించడం యూదుల, క్రైస్తవుల ఆచారమన్నారు. అదే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఆర్సిఎం క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మ్రాని కొమ్మల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించుకోవడం క్రైస్తవుల ఆనవాయితిగా వస్తుందన్నారు. గాడిదపిల్లపై యేరుషలేము దేవాలయానికి ఏసుప్రభు ప్రయాణించడం, ప్రేమించడం వినయానికి విధేయతకు నిదర్శనమన్నారు. గాడిద పిల్లను ద్వేషించే జంతువుగా భావించే యూధులకు, క్రీస్తు ప్రభువు ఎన్నికలేని దానిని సమాజంలోని తీసివేయబడిన వారిని, ఇంటికి తీసేసిన మూలరాయి తరహాలో దేవుడు పేదలను ఆసీనంపై ఆశీర్వదించి, గర్వాత్ములను, అహంకారులను, అధికారులను ఆసీనాలపై త్రోచేసినట్లు, దేవుడు నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో దీనసేవ సభ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు మలిపెద్ద కన్నయ్య, చిరంజీవి, సుధాకర్, దాసు, పరమ స్వామిదాసు, యాకోబు, బాబు, రామ్మూర్తి, నాగేశ్వరరావు, రాంబాబు, శివాజీ, నవీన్, కిరణ్, జోజి, చంద్రబాబు, రత్తయ్య, మొతీర్, మహిళా నాయకులు సులోచన, మనెమ్మ, మమత, కౌసల్య, బాయమ్మ, సుజాత, మౌనిక, కిట్టి, వరమ్మా, మమ్మి, విజ్జమ్మ, లలిత, ప్రమీల, చిట్టెమ్మ సంతోషం, లక్ష్మి, రాజీ, మంగా, అన్నపూర్ణ, రుక్మిణి, జయమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌పై సన్నాహక సమావేశం



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంపై స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. అదే విధంగా దేశంలో రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్, మైనార్టీ సెల్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టల ఆదివారం జరుపుకున్న క్రైస్తవ సోదరులు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని ఉన్న చర్చిలలో ఆదివారం ఆయా పాస్టర్స్ అండ్ ఫాదర్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు గత కొద్ది రోజుల నుండి ఉపాస ప్రార్ధనలో భాగంగా ఒలివల కొండ పైన ప్రార్ధనలు చేసిన పరిశుద్ధుడు యేసయ్య ఊరులోనికి వచ్చిన సందర్భంగా ఈత మట్టలకు పూలను గుచ్చి అవి చేత పట్టుకొని క్రైస్తవులు గ్రామంలో యేసయ్యా యేసయ్యా అంటూ పాటలు పాడుకుంటూ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గానుగుపాడు లోని సీఎస్ఐ చర్చి లో ఫాస్పేట్ చైర్మన్ రెవరెండ్ ఆంధ్రోస్ పాస్టర్ ఆధ్వర్యంలో ఈత మట్టలతో గ్రామంలో వీధుల్లో యేసయ్యా యేసయ్యా అంటూ ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.



# కిన్నెరసానిపై కడుతున్న వంతెన ను పరిశీలించిన పోడియం బాబురావు..



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** -మండల కేంద్రం నుండి మామ కన్ను వెళ్లే దారిలో కిన్నెరసానిపై కడుతున్న వంతెన ను తినపాక బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పోడియం బాబురావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరి నోముల వజ్రేశ్వరరావు బిజెపి మండలాధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసచారి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మాణం పనులు నత్తనడకన సాగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మాణానికి సంబంధించి ఆడవిశాఖ అనుమతి లేకపోవడంతోనే వంతెన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని ఈ విషయమై బిజెపి రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకుపోతామని వంతెన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయి ఎందుకు సంబంధిత ఆటవిశాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మయ్య బూత్ అధ్యక్షులు గొగ్గెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం- ప్రైవేట్ కళాశాలలు

**- నిబంధనలకు విరుద్ధంగా ఎడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాల, - ఆందోళ చేపట్టిన టాస్మా సభ్యులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**







చదువుల పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే మొక్కనుంచే పునాదులు అనేది ప్రతిష్టంగా ఉండాలి అని చెబుతూ స్థానిక ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను ఒక మిషను లాగా తయారు చేస్తూ ఉన్న తరుణంలో అందరికంటే ముందుగానే నిద్ర లేస్తూ విద్యార్థులను కాదు కాదు కోడి పిల్లలను యుద్ధానికి తయారుచేసే ప్రయత్నంలో ఒక సంఘటన ఆదివారం నాడు సత్తుపల్లిలో నెలకొన్నది. అది ఏమిటంటే.... సత్తుపల్లి పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం విధ్యార్థుల ఎడ్మిషన్ కోసం సెలవు దినం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తుండగా టాస్మా సభ్యులు అడ్డుకొని స్కూల్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. సత్తుపల్లి విధ్యాశాఖ అధికారికి టాస్మా సభ్యులు ఫిర్యాదు చెయ్యటం తో ఆ పాఠశాల వద్దకు చెరుకొని ఎడ్మిషన్ టెస్ట్ కు సంబందించిన క్వశ్చన్ పేపర్లు,ఆన్సర్లు పేపర్లు స్వాధీనం చేసుకొని ఉన్నాధికారుల దృష్టి కి తీసుకెళ్ళి పాఠశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు..ఎడ్మిషన్ టెస్ట్ పేరుతో భారీ దోపిడికి పాల్పడుతుందని సత్తుపల్లిలో విధ్యార్థులకు ఎడ్మిషన్ ఇచ్చి విజయవాడ లాంటి మహా నగరల్లో చదివించేలా విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ స్కూల్ బ్యాగ్ నుండి పాఠ్యా పుస్తకాల వరకు దోపిడికి పాల్పడుతున్నారని అలానే సోమ్ము ఒకరిది సోకు ఒకరి అన్నట్లు ఈ ప్రైవేట్ స్కూల్ పరిస్థితి ఉందని చదివేది విజయవాడలోని కార్పోరేట్ స్కూల్ లల్లో ఎక్కువ శాతం మార్కులు వచ్చాక చాటింపు కొట్టుకునేది సత్తుపల్లి ప్రైవేటు స్కూల్ అని టాస్మా సభ్యులు ఆరోపించారు.

**ఇకనుంచి ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటారో చూద్దాం**

వేసవికాలం వచ్చింది అంటే ప్రతి ఒక్క పిల్లవాడికి తల్లిద ండ్రులు ఎండ నుంచి పిల్లలను కాపాడటానికి ప్రభుత్వం వారు ఒంటిపూట తరగతులు నిర్వహించమని చెబు తుంటే స్థానిక ప్రైవేట్ పాఠశాలలు కొన్ని తమ ఇష్టానుసారం చిన్న ,పెద్ద పిల్లలు అని తేడా లేకుండా తమ పాఠశాలలో తరగతులు యధాహావిధిగా ఉదయం 7:30 నుంచి సాయంత్రం 5:00 వరకు చిన్న పిల్లలని కూడా చూడకుండా వారి లబ్ధికోసం పాఠశాల పేరుని, ఆదాయని పెంచడం కోసం పసి పిల్లలపై ఒత్తిడి పెంచి వారి ఆరోగ్యాన్ని విద్య పేరుతో హరించడానికి సిద్ధంగా ఉన్నాయి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ సమయంలో చాలావరకు విద్యార్థులకు పరీక్షలు అయిపోయిన సందర్భంలో వేసవికాలంలో స్పెషల్ సమ్మర్ క్లాస్సెస్ అని ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి . ఇటువంటి ప్రైవేట్ పాఠశాలలపై ఈ సమ్మర్ క్లాసెస్ పేరుతో పిల్లలకు ప్రభుత్వం నిర్ణయించిన సెలవులను కూడా ప్రైవేటు పాఠశాలలు హరిస్తున్నాయి. ఇలా నిర్వహించే పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా నిర్వహించే పాఠశాలలపై ఏ రకమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## వల్లభి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో ఎస్సీ వర్గీకరణ అమలుకు దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా భూమి లేని వారైనా ఉన్నారు కానీ ఏ దేశంలో లేని కుల వ్యవస్థ మనదేశంలోని ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట హైదరాబాదు నుండి కోదాడ మీదుగా వల్లభి గ్రామానికి చేరుకొని ప్రధాన సెంటర్ నుండి సీతారాముల దేవస్థానంలో పూజలు నిర్వహించి కాలినడకన ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహాన్ని ఆవిష్కరించి సభలో పాల్గొని మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ముగ్గురు మహనీయులు జన్మించారని ఆ ముగ్గురు మహాత్మ జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రావ్ , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయుల కుటుంబాలకు మనమెంతో రుణపడి ఉన్నామని తెలిపారు. ఆ ముగ్గురు పుట్టకపోతే ఈ వర్గాలకు ఈమాత్రం కూడా అవకాశాలు దొరికేవి కావన్నారు. కొన్ని కులాల వారే సంపద కలిగి ఉండాలని, స్వేచ్ఛగా తిరగాలని, సేవ చేయాలని ఈ దేశ సంస్కృతిలోనే ఉందని, కానీ వేల సంవత్సరాల క్రితం పుట్టిన మనల్ని ఈనాటికి అంటరాని వారిగానే చూడటం ఈ దేశంలో మాత్రమే ఉందని ఆవేదన చెందారు. ఈ కుల వ్యవస్థలో దళిత కుటుంబాలలో పుట్టిన బలహీన వర్గాలలో పుట్టిన ఎందరో మహానుభావులు ఈ దేశంలో కుల వివక్షనకు గురవుతూనే ఉన్నారన్నారు. 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కానీ నేడు రాజ్యాంగం వల్ల సుప్రీంకోర్టు తీర్పు వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. నేడు వర్గీకరణ న్యాయమైందని యావత్ సమాజమే తోడుగా నిలిచిందని వారందరికీ ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటామని తెలిపారు. వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ జయంతి సోమవారం నుంచి వర్గీకరణ చట్టపరంగా అమలవుతు ందని, రానున్న రోజుల్లో తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని ఆ బాధ్యత సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఎంత కష్టం వచ్చినా చదివే విషయంలో ఏమాత్రం తగ్గొద్దని రేపటి పిల్లల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని అన్నారు. రానున్న రోజుల్లో మన పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నరసయ్య , మంద దేవేంద్ర ప్రసాద్ , కొత్తపల్లి గురు ప్రసాద్ , ఏపూరి వెంకటేశ్వర్లు , వినసపల్లి అశోక్, కూరపాటి సునీల్ , తూరుగంటి అంజయ్య , వంగూరి ఆనందరావు , బచ్చలకూర వెంకటేశ్వర్లు , నూకల నాగేశ్వరరావు , బొద్దు అనిల్, పగిడి కత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాల ఇందిరమ్మకు నివాళ్ళర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 13) సింగరేణి మండల ఎస్సైగా విధులు నిర్వహించి ప్రస్తుతం టాస్క్ పోర్స్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ చిత్రపటానికి వైరా మాజీ ఎటమ్మెల్యే లావుడ్యా రాముల ునాయక్ నివాళ్లుఅర్పించారు. పుష్పాల ఇందిరమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి లో నిర్వహించారు. ఈసందర్బంగా ఇందిరమ్మ కుమారులైన ఎస్సై రామారావు, అయన సోదరులను పరామర్శించారు.పుష్పాల ఇందిరమ్మ తన బిడ్డలను ఉన్నతస్థితికి తీసుకరావటానికి పడిన కష్టాన్ని కుటుంబ సభ్యుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ధన్యజీవి అని మాజీ ఎమ్మెల్యేరాములునాయక్ కొనియాడారు.

## కల్లూరు పట్టణ పురవీధులలో మారు మ్రోగిన హోసన్న నినాదాలు..

**-శాంతి, ప్రేమ, దాన ధర్మాలకు ,త్యాగాలకు నిలయం**

**-తపస్ కాల ఉపవాస దీక్షలు,-కల్లూరు విచారణ గురువులు సురేష్ జోషి**



**కల్లూరు ఏప్రిల్13(సూర్య న్యూస్):**
కల్లూరు పట్టణ పరిధిలోని క్రీస్తు రాజు మందిరం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా కల్లూరు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న లిటిల్ ఫ్లవర్ చర్చి వరకు పురవీధులలో హోసన్న నినాదా లతో మారు మ్రోగాయి. శాంతి ప్రేమ దానధర్మాలకు త్యాగాలకు నిలయం తపస్ కాల ఉపవాస దీక్షలు అని కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాధర్ సురేష్ జోషి అన్నారు. ఆదివారం కల్లూరు పట్టణంలోని పునీత చిన్న తేజమ్మ దేవాలయంలో మ్రాని కొమ్మల ఆదివార%శీ% ఆనాడు యేసయ్యను గాడిద పిల్లపై వీధి వీధులలో ఊరేగించి జై హోసన్న అనే నినాదంతో పులకించే నాట్యాలతో ఆనందాలతో యేసయ్యను పురవీధులలో ఊరేగించిన విధానాన్ని నేడు మన వీధులలో ఎంతో గొప్పగా యేసయ్య మన మధ్యన ఉన్నాడని భావించి హోసన్న నినాదాలతో జయ జయ గీతాలతో ఆలపిస్తూ భారీ ర్యాలీని నిర్వహించుకోవటం ,వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం యేసుని యొక్క ప్రేమ ప్రతి ఒక్కరు నిలకడగా నిలిచి ఉన్నదని అందుకు నిదర్శనమే ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆదర్శమని కల్లూరు విచారణ గురువులు సురేష్ జోషి అన్నారు. అనంతరం పూజా బలిని నిర్వహించి, వారం రోజులపాటు జరిగే ఉపవాస కాలంలోని ఆఖరు ఘట్టాలు మొదలయ్యాయని యేసయ్య చిందించిన రక్తము, ఆయన పడిన శ్రమ, అనుభవించిన కష్టము, రాళ్లతో కొట్టబడి బాధించబడి, ఉమ్మి వేయబడి ,యేసయ్య సిలువ వేసిన ఘడియలు ఆసన్నమయాయని తపస్ కాల ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ,ప్రతి ఒక్కరు భక్తి విశ్వాసంతో మెలగాలని, దానధర్మాలతో ఉపవాస దీక్షల్లో పాల్గొనాలని, కల్లూరు విచారణ పరిధిలో ఉన్న పది గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు. పవిత్ర గురువారము రాత్రి శిశువుల పాదాలు కడుగుట, కడరాత్రి భోజనంతో మొదలుకొని పవిత్ర శుక్రవారం ( గుడ్ ఫ్రైడే ) కల్లూరు పట్టణంలోని అన్ని వీధులలో సజీవ సిలువ మార్గము లో పాల్గొని యేసు యొక్క మహిమలను తెలుసుకొని పాప విమోచనానికి నివారణ మార్గంగా ఆయన కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విచారణ కన్య స్త్రీలు, కల్లూరు ప్యారిష్ కమిటీ,మరియ దళం సభ్యులు, ఉపదేశకులు, యువకులు సంఘస్తులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

**-సిపిఐ(ఎం) వైరా మహిళా శాఖా డిమాండ్**

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహ రించుకోవాలని సిపిఐ(ఎం) నాయకులు గుడి మెట్ల రజిత, కంసాని మల్లికాంబ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ(ఎం) వైరా మహిళా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, శాఖ కార్యదర్శి కంసాని మల్లికాంబ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటర్ కు 2 రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారంగా పెంచి ప్రజలపై మోయలేని భారం వేస్తుందని విమర్శించారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై "మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా" ధరల మీద ధరలు పెంచడం దారుణమని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట పద్మావతి, మాదినేని రజిని, దేవబత్తిని లక్ష్మీతులసి, ఇమ్మడి శైలజ, తడికమల్ల కుమారి, గుద్ద కళ్యాణి, గద్దం మల్లిక, సాతెల్లి సత్యవాణి, శంకరశెట్టి కృష్ణవేణి, తెల్లబోయిన ఉమా, గుత్తికొండ శ్రీదేవి, మాయసింగ్, కుదురుపాక హేమా, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గన్నీసంచులు వెంటనే సరఫరా చేయాలి

## -రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

కల్లూరు ఏప్రిల్13(సూర్య న్యూస్)





మండలపరిధి రావికంపాడు,పుల్లయ్య బంజరు గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని,రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలని,గన్ని బ్యాగులు రైతులకు సరిపడా వెంటనే అందించాలని గన్ని బ్యాగులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల రైతులకు నష్టం జరగకుండా అవసరమైన పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.కాటాలు వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించాలని,క్వింటాలుకు రూ ఐదువందల రూపాయల బోనస్ ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

తాలు పేరుతో మిల్లర్లు తరుగు తీస్తున్నారని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తరుగు తీయవద్దని కోరారు.ఈకార్య క్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి,రైతుసంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు సామినేని హనుమంతరావు,ముదిగొండ అంజయ్య,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జనరావు,రైతులు శీలం నాగిరెడ్డి, సీతారామరాజు,బోగినబోయిన కోటయ్య,మాదల సత్య నారాయణ, పోట్రు అర్జున రావు,హుసేన్,రైతుసంఘ నాయకులు బట్టు నరసింహారావు,చింతల పూడి పురుషోత్తం,దోమతోట్టి పుల్లయ్య,రాయి వెంకట సత్యనారాయణ,సామినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

## లేదంటే ఉద్యమ బాటే టిజిఇజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి

ఖమ్మం (సూర్య బ్యూరో):









ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్లికమిటీ ( *TGEJAC ) కార్యవర్గ సమావేశం ఈ రోజు టీఎన్జీవోస్ భవన్లో జరిగింది. ఖమ్మం జిల్లా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 5 డి.ఎ లు పెండింగ్లో లేవని మన రాష్ట్ర చరిత్రలో కూడా ఇప్పటివరకు ఐదు డి.ఏలు పెండింగ్ లో ఉన్నట్లు ఎప్పుడు లేదని వెంటనే పెండింగ్ డి.ఎ లు విడుదల చేయాలని అన్నారు.త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీ జేఏసీ తో చర్చిస్తు%శీ%ది అని అన్నారు. త్వరలోనే ఉద్యోగుల సదస్సు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించి రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , రాయల నరసింహారావు, యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు ,టిజిఇజేఏసీ రాష్ట్ర కో- చైర్మన్ దేవరకొండ సైదులు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విజయ్, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య,పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య,పి.పుల్లయ్య , డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, టి.పి.టిఎఫ్టి. వెంగళరావు , ఎస్.టి. ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు , టి.జి. పి.ఆర్.టి యు మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీజీజెఎల్ఏ సెక్రటరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే మన్సూర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు ఎన్ రమేష్ గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజుఅంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటి నుండి జిల్లా స్థాయిలో జరిగే కార్యాచరణ మేరకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పించడం ఖమ్మం జిల్లాలో రాష్ట్ర జేఏసీ నాయకులును ఆహ్వానించి పెద్ద ఎత్తున ఉద్యోగుల సదస్సును ఈ నెలలో నిర్వహించాలని కార్యవర్గ సమావేశం తీర్మానించినది ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీ.ఎ లు , పెండింగ్ బకాయిలు వెంటనే ఉద్యోగులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాచరణకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ ఆఫీసర్స్, కార్మికులు, పెన్షనర్స్ మరియు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పూర్తిస్థాయిలో మద్దతునివ్వాలని ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేసింది.




# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్, కేటీఆర్ మాత్రమే

## -కేసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష

## - రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపు

## - మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు.వనజీవి పద్మశ్రీ దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్రా మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రజోతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వ్యవస్థలు దుర్భరంగా తయారయ్యాయని విమర్శించారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని అన్నారు. పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనాలు ఎండిపోయాయని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని ,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని,ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు. అనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనకాల వెంకటరావు మాజీ జెడ్పీటిసి చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, లక్కినేని అలేఖ్య వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరావు, కనగాల సురేష్ బాబు, వంగా గిరిజపతిరావు, కోమటి ప్రసాద్, లగడిపాటి శ్రీనివాస్, గోదా చెన్నారావు, తేజవత్ తావు నాయక్,వేముల నరసింహారావు, తడికమళ్ళ శేఖర్, కొప్పుల రంగరావు, షేక్ గౌస్, యలమర్తి శ్రీనివాసరావు, బండారిపల్లి నాగేశ్వరావు, కొత్తగుండ్ల అప్పారావు, జోనెబోయిన నాగేశ్వరావు, సూరపరెడ్డి కిరణ్ రెడ్డి, తన్నీరు కృష్ణ, ఏటుకూరి వెంకట అప్పారావు,



తుమ్మలపల్లి రమేష్, కృష్ణారావు, బెల్లంకొండ చలపతిరావు, చిలుకూరు వెంకటరామరావు, గాయం వెంకటేశ్వరావు, తెలగొర్ల జనార్ధన్, కోట ప్రభాకర్, సోషల్ మీడియా వారియర్స్ మరీదు చంద్రశేఖర్, మరకాల చంటి, మరకాల వెంకీ, మండల ముఖ్య నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం..తో భర్తను హత్య చేసేందుకు కుట్ర...

**-హత్య చేయించేందుకు 20 లక్షల సుపారీ...అడ్వాన్స్ గా 5 లక్షలు...**

**5 గురు నిందుతులు అరెస్ట్ ..రిమాండ్ కు తరలింపు...**

**-ఆయుధాలు, 90 వేల నగదు, 5 cell Phoneµs Creta TS 04 EH 5679 కారు స్వాధీనం....**

**-కేసు వివరాలు వెల్లడించిన ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్..భానుప్రకాశ్..**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన తొట దర్మ అనే వ్యక్తి భార్యతో అదే గ్రామానికి చెందిన కొండూరి రామంజనేయులు ఏరాము అనే వ్యక్తి కి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భర్త దర్మకు ఈ అక్రమ సంబంధం విషయం తెలిసి భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.ఎలాగైనా ప్రియురాలి భర్త అడ్డు తొలగించి అక్రమ సంబంధం కొనసాగించాలని హత్య కు ప్రణాళిక రచించిన A1 నిందుతుడు కొండూరి రామంజనేయులు ముందుగా ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన A2) దంతాల వెంకట నారాయణ ఏ రాము అనే వ్యక్తి దర్మ ను హత్య చేయాలనే విషయాన్ని వివరించాడు. దాంతో వెంకట్ తన స్నేహితుడైన రౌడీ షిటర్ అయిన A3) పగాడాల విజయ్ కుమార్ ఏచంటి'ని A1 నిందుతుడు కు పరిచయం చేశాడు. హత్య కు 20 లక్షల రూపాయలు సుపారీ గా ఒప్పుకున్నారు. అడ్వాన్స్ గా 5 లక్షలు తీసుకొన్నారు. పధకం ప్రకారం గత నెల 12 న (మార్చి 12) శశి దాబా దంసాలపురం వద్ద తోట దర్మ ను కిడ్నాప్ చేసిన నిందుతులు పలు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి A1 నిందుతుడు కు వీడియో కాల్ ద్వారా దర్మ ను చూపించి నిర్ధారించుకున్నారు. హత్య చేస్తామని మరికొంత డబ్బు చెల్లించాలని రాము ను నిందుతులు అడిగారు. కాల్ కట్ చేసిన రాము పలుమార్లు కాల్ చేసిన స్పందించలేదు... దింతో విసుగు చెందిన నిందుతులు బంధించిన దర్మ ను బెదిరించి ఫోన్ పే ద్వారా లక్ష యాభై వేల రూపాయల నగదు, బంగారు గొలుసు తీసుకొని వదిలి పెట్టి వెళిపోయారు.బాధితుడు దర్మ తనకు ప్రాణహాని వుందని ఏప్రియల్ 11 న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో విచారణ జరిపిన ఖానాపురం హవేలీ పోలీసులు ఆదివారం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో సమావేశం అయినట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.నిందుతుల నుండి 1) రెండు కత్తులు, 2) ఎయిర్ గన్, 3) 90 వేల నగదు, 4) సెల్ ఫోన్లు, 5) కారు TS 04 EH 5679 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**అరెస్ట్ అయిన నిందుతులు.**

A1) Konduri Ramanjaneyulu @Ramu 34yrs, Owner cum Proclain operator R/o Suvarnapuram village of Mudigonda Mandal
A2) Danthala Venkata Narayana @ Venkat, 31yrs, Car driver R/o Barugudem village of Khammam Rural Mandal
A3) Pagadala Vijay Kumar @ Chanti, 30yrs, Motor cycle mechanic R/o Road No.6 Agraharam New Colony Khammam.
A4) Vemula Krishna, 2lyis, Motor cycle mechanic R/o Road No.19 Agraharam Colony Khammam }
A5) Burri Vijay 23yrs, Decoration work R/o Brundavan Colony Puvvada Ajay Nagar Colony Khammam..

# వైద్యులకు అండగా నిలుస్తా..

**-ఐఎంఏ వైద్యుల పునశ్చరణ తరగతుల ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**-పార్కింగ్ సమస్య అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అభయం**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజలకు వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్లం దరికీ అండగా నిలుస్తానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహా యం రెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ ) ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన డాక్టర్ల పునశ్చరణ శిబి రాన్ని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లా డుతూ.. ఆరోగ్య జాగ్రత్తపై ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు. పార్కింగ్ అనుమతుల విషయంపై కలెక్టర్, ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్తానని, లైసెన్స్ క్లియరెన్స్ సమస్య పరిష్కారానికి కూడా కృషి చేస్తానని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో..: వైద్యులు కంభంపాటి నారాయణరావు, బొల్లికొండ శ్రీనివాస్ రావు, కుసుమరాజు రవికుమార్, సతీష్ నారాయణ చౌదరి, జీవీ. మురళి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లు తక్షణమే రద్దు చేయాలి



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
వక్ఫ్ బిల్లు అమలుకు నిరసనగా ముస్లింలు , క్రైస్తవులు ఆదివారం వైరా లోని మసీదు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం, క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ వక్ఫ్ బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు ఈ బిల్లుకు నిరసనగా శాంతియుతంగా తమ నిరసనను చేపడుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. సయ్యద్ అన్వర్, షేక్ సొంద్ సాహెబ్,షేక్ రసూల్ ,షేక్ రెహామాన్ ,మద్దెల రవి, పనితీ సైదులు, చిన్ని , సూతకానీ శ్రీకాంత్ ,గారపాట అశోక్, అప్పం సురేష్, మనోహర్,సూతకాని శ్రీకాంత్. షేక్.కౌసర్ ,షేక్ మీరా షేక్ రెహామాన్,షేక్ నబీ. షేక్ గౌస్,షేక్,నయీమ్ .షేక్ మీరా, సయ్యద్. అక్రమ్, షేక్.వలిజాన్ ,షేక్ నయీమ్, షేక్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వన జీవి రామయ్యకు ఘనంగా నివాళి

**-వనజీవి రామయ్య కి ఘన నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ,టీజీ ఐడిసి చైర్మన్ మూవా విజయబాబు ,డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య హాజరయ్యారు**







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో కోటి మొక్కలు ప్రధాత మృతి, ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు. వన జీవి రామయ్య ఇటీవల మన్నిం చగా, వారికి మొక్కలపై ఉన్న ప్రేమ, మొక్కల యొక్క గొప్పత నాన్ని ప్రజలకు తెలియజేయడం లో వారు పోషించినటువంటి పాత్ర గురించి రామయ్య గా చేసిన ఎన్నో మంచి పనులు గుర్తుకు తెచ్చుకొని చింతిస్తూ వారి మృతదేహానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమ పక్షించిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి టీజీఐడీసి చైర్మన్ ముహ విజయబాబు,డిసిసిబి డైరెక్టర్ తులూరి బ్రహ్మయ్య . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి ,మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది .

# డిప్యూటీ సీఎం భట్టి ని కలిసిన శైలో బంకర్ బాధితులు

**– కాలనీ సందర్శించి సమస్య పరిష్కరిస్తానని మంత్రి హామీ.**

**– మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ వాసులు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి శైలో బంకర్ కాలుష్య సమ స్యకు వ్యతిరేకంగా గత నెల 30 రోజుల పాటు పలు ఆందోళనలతో కూడిన రిలే నిరాహార దీక్షలు చేపట్టి, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, హామీతో ధర్నా విరమించిన అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులు తమకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా మంత్రులను ,సింగరేణి ఉన్నత అధికారుల కార్యాలయాలను సందర్శించారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను తమ క్యాంపు కార్యాలయంలో కాలనీ కమిటీ సభ్యులు కలిసి సింగరేణి శైలో బంకర్ కాలుష్యానికి తీవ్రంగా నష్టపోతున్నామని ప్రజా ప్రభుత్వం స్పందించి తమకు త్వరితగతిన న్యాయం చేయాలని, తమ కాలనీకి పునరావాసం కల్పించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క త్వరలోనే తమ కాలనీ చేరుకొని పరిస్థితి పర్యవేక్షించి తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి హామీతో హర్షించిన కాలనీ కమిటీ సభ్యులు బట్టిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కదారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, వాడపల్లి కోటేశ్వరరావు, బరగడ నరేంద్ర, రామాల నాగమణి, పాలకుర్తి రత్నమ్మ, ఎస్.కె జాన్ బి, పాలకుర్తి ప్రసాద్ (జె.డి), మారోజు అశోక్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

# చంద్రుగొండలో వడగళ్లతో కూడిన భారీ వర్షం

## - ఆందోళనలో మామిడి వరి మొక్కజొన్న మిర్చి రైతులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**
చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఈదురు గాలులు వడగళ్ల తో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో డ్రైనేజీలు ఉప్పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చంద్రుగొండ, తిప్పనపల్లి, అయ్యన్నపాలెం, దామరచర్ల, గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది. ఇప్పటికే అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు మళ్ళీ ఈ అకాల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. దానికి తోడు వడగళ్ల వాన పడటంతో మావి ఎడికి పంటలు నష్టం వాటిల్లగా, కోతకు సిద్ధంగా ఉన్న వరి నేలరాలింది. ఇప్పటికే ఈ సీజన్ లో మూడుసార్లు గాలి దుమారం రావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ అకాల వర్షాల కారణంగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

---

# భారత రాజ్యాంగమే.. బిజెపి అజెండా

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో అంబేద్కర్‌కు అవమానం, -పార్లమెంట్లో కనీసం చిత్రపటం పెట్టని వైనం -బడుగు బలహీనవర్గాల పక్షపాతి కేంద్ర ప్రభుత్వం, -పార్టీ సంస్థాగత నిర్మాణానికి కార్యకర్తలతో కలిసి సైనికుడిలా పని చేస్తా , -బిజెపి జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, -బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**







**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే బిజెపి ప్రధాన ఎజెండా అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేసే ఏకైక పార్టీ కమలం పార్టీ అని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర రావుతో కలిసి పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేసేది కేవలం బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, గత కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ కు అవమానాలను మాత్రమే మిగిలిచ్చిందని విమర్శించారు. కనీసం పార్లమెంట్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా పెట్టకుండా బడుగు బలహీన వర్గాల పట్ల తమ వైఖరిని తేటతెల్లం చేసిందని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని తూచ తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని మాదిరిగా దళిత, గిరిజన వర్గాలకు చెందిన వారిని రాష్ట్ర పతులను చేసిన ఘనత బిజెపికి మాత్రమే దక్కిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మొగ్గు చూపుతున్న ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంస్థ గత బలోపేతానికి తనతోపాటు కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 వరకు అంబేద్కర్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో వాడ వాడనా ఘనంగా నిర్వహించాలని కోరారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సుధాకర్ రెడ్డి అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి, విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటరీ కోఆర్డినేటర్ నంబూరి రామలింగేశ్వర రావు, గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, దేవకీ వాసుదేవరావు, ఈవీ రమేష్, నున్నా రవికుమార్, దొంగల సత్యనారాయణ, కోటమర్తి సుదర్శన్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నీరుకొండ ఉషారాణి, రేఖా సత్యనారాయణ, మాడుగుల చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య పాడి మోసిన మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ రాంప్రసాద్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో కోటి మొక్కలు ప్రధాత మృతి, ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు. వనజీవి రామయ్య ఇటీవల మన్నించగా, వారికి మొక్కలపై ఉన్న ప్రేమ, మొక్కల యొక్క గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంలో వారు పోషించినటువంటి పాత్ర గురించి రామయ్య గా చేసిన ఎన్నో మంచి పనులు గుర్తుకు తెచ్చుకొని చింతిస్తూ వారి మృతదేహానికి ఘన నివాళులు అర్పించి వనజీవి రామయ్య పాడి మోసిన ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాస్ రెడ్డి మరియు తాసిల్దార్ రాంప్రసాద్ ఘన నివాళులు అర్పించారు .



## సుమంత్‌ను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్ ను ఆది వారం తెలంగాణ రాష్ట్ర ఇరిగే షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, తుల్లూరి బ్రహ్మయ్య పరామర్శించారు.సుమంత్ అమ్మమ్మ యల్లంకి రాధమ్మ ఇటీవల మరణించారు.సమాచారం తెలిసిన మువ్వా విజయ్ బాబు, లేళ్ల వెంకటరెడ్డి,తుల్లూరి బ్రహ్మయ్య గుండెపుడి లోని సుమంత్ నివాసానికి వెళ్లి రాధమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగలాల్ నాయక్, జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు), మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాలూరి వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు కంచర్ల హరీష్, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్, ఎండపెల్లి చిట్టిబాబు, గాదె సురేష్, మద్దబోయిన నాగరాజు,కంచర్ల సూర్య ప్రకాష్ రావు,మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ముత్యాలమ్మ నాభి శిలా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి అశ్వా రావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను గోపాలపురం గ్రామస్తులు మేళతాళాలతో గ్రామంలోకి ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్ర రైతులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం గండుగులపల్లి లోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు జోన్ల పామాయిల్ రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు ఐదు జోన్ల ఆంధ్ర పామాయిల్ రైతులకు అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రషింగ్ కు అనుమతి ఇవ్వడం పట్ల రైతులు హర్ష వ్యక్తం చేస్తూ మంత్రి తుమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ క్రమంలోనే శాలువాతో ఘనంగా సన్మానించారు ఆంధ్ర పామ్ ఆయిల్ ఫ్రూట్ అప్పారావుపేట పామల్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేసి తెలంగాణ ఓ ఆర్ ఆర్ తో సమానంగా ఉందని నిర్ధారించడంతో ఈ దిశలను ఆంధ్ర రైతులకు లాభం చేకూరే అవకాశం ఉండటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

సూర్య
సోమవారం 14 ఏప్రిల్ 2025

# సంక్షేమములో తెలంగాణ దేశానికే ఆదర్శం

**– అన్ని రాష్ట్రాల చూపు తెలంగాణ వైపు**
**– గత పాలకులు పదేళ్లపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప ఇవ్వలేదు**
**– సన్న బియ్యంతో 3.10 కోట్ల మందికి లబ్ధి**
**– సన్న బియ్యానికి ఏడాదికి 13,525 కోట్లు వెచ్చిస్తున్నాం**
**– 9,000 కోట్లు తో రాజీవ్ యువ వికాసం**
**– జూన్ 2 నుంచి9 వరకు రాజీవ్ యువ వికాసం అనుమతి పత్రాలు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ**
**– సన్నధాన్యం బోనస్ కు 2,675 కోట్లు ఖర్చు చేస్తున్నాం**
**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు అన్నారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పది సంవత్సరాలపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు. సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురు చూసే వారికి గత ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు, 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకిత భావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలను ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం 21 వేల కోట్లు, రైతు భరోసా కు 18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు



సాధించుకున్నారూ. వారి కలలు నిజం చేసే క్రమంలో ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి సాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటి వరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం వివరించారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం పాల్గొన్నారు.

## విజయవంతమైన తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య యాత్ర





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్ మండి ఫంక్షన్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యం లో ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త "తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర" జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్దకు ఈ చైతన్య యాత్ర చేరింది. తెలంగాణ ఉద్యమకారుల అమరవీరుల స్థూపం వద్ద పూలు ,పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించినారు. అంతకు ముందు మహిళ ఉద్యమ కారులు పెద్దఎత్తున బతుకమ్మ లతో స్వాగతం పలికారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని ,25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని , ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు పగడాల నరేందర్ ,పెళ్ళూరి విజయ్ కుమార్,బచ్చల పద్మా చారి ,జడల వెంకటేశ్వరావు, రవిచంద్ర చౌహాన్,లింగం బోయిన సతీశ్,తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్, వద్దెబోయిన వరలక్ష్మి ,రాచబోయిన ఉమాయాదవ్ ,షేక్ అబ్బాస్,ఎస్.డి.బురాన్,ఆసిఫ్,బాలిన భాస్కరరెడ్డి,గాలి రాము గౌడ్, యాకుబ్,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,అడపా ప్రవీణ్ కుమార్,సజ్జ రామకృష్ణ,కొరివి ధనలక్ష్మి, మేరీ, విక్టోరియా, కామని అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, పద్మ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య కు ఘన నివాళి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

పద్మ శ్రీ వన జీవి రామయ్య మృతి పట్ల దరిపల్లి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ కిరణ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య మా బాబాయి, నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి, మొక్కలు పెంచాలి, మొక్కలను సంరక్షించాలని, రామయ్య ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు, గుట్టలు, లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి, మొక్కల సంరక్షణకు పరితపించేవాడని ,నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాధాన్యాన్ని చాటిచెప్పారన్నారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ, మా బాబాయి డాక్టర్ దరిపల్లి రామయ్య ను అందరూ వనజీవి రామయ్య గా పిలుస్తూ ఉంటారని ,మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు, పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదు అనే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య బలంగా



నమ్మారన్నారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు. వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య, ఈ లోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ, హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తోపాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్ధన్, నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి... మదన్ లాల్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే బీ ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వైరా నియోజక వర్గం మాజీ ఏం ఎల్ ఏ మదన్ లాల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండలం కేంద్రంలో గల పార్టీ సీనియర్ నాయకుడు బోడపోతుల.బాబు ఇంటి వద్ద ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు.రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు తరలి రావాలని మదన్ లాల్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయల.నాగేశ్వరావు,కిలరు.కిరణ్, రోషన్ బెగ్,జడ మల్లేశం,జీడయ్య,బాబులాల్ పాల్గొన్నారు.

## వనజీ రామయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన దరిపల్లి రామయ్య మన మధ్యలో లేకపోవడం బాధాకరం తన చిన్ననాటి నుండి మొక్కలు నాటాలని దృఢ సంకల్పంతో కోటి మొక్కలు నాటారాణి వారి తుది శ్వాస వరకు ప్రకృతి ప్రేమికులుగా మిగిలారని తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశానికే వన్నె తెచ్చి న గొప్ప వ్యక్తిని అని కొనియాడారు ఆయన శవ యాత్రలో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి జోహార్ దరిపల్లి రామయ్య కు జోహార్లు అని నినాదాలు తెలిపి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కలిసికట్టుగా మొక్కలు నాటాలని వృక్ష ప్రేమికులుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్లు,భోజనం ప్యాకెట్ పంపిణీ..



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): భారత రాజ్యాంగం నిర్మాత,సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకను ఆదివారం ముందస్తుగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జయంతి పురస్కరణలో భాగంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ లో ఉన్న సి.ఎస్.ఐ చర్చ్ ఎదురుగా భిక్షాటన చేసే వృద్ధులకు,వికలాంగులకు పండ్లు,భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవలిక, పంది వేణు,కె.సైదులు,సీతారాములు,గట్టికొండ చుక్కయ్య,పడిశాల వీరస్వామి,కె.కాశయ్య పాల్గొన్నారు.

## 128 కోట్లతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

### -మధిర మండల వ్యాప్తంగా 12 కోట్ల 75 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### -డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క







మధిర, సూర్య మేజర్ న్యూస్: 128 కోట్లతో పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన అనేక నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. వంగవీడు గ్రామం నుండి నక్కలగరుబు వరకు 5 కోట్ల 25 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణాపురం నుండి భగవాన్లపురం వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు, ఆత్కూరు గ్రామంలో ఆత్కూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలని వయా పిల్లిగుట్ట వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయ పట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని తెలిపారు.మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రెన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నేడు మధిర మండలంలో వివిధ గ్రామాలలో 12 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,అదనపు కలెక్టర్ శ్రీజా, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ., ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా మట్టల పండుగ!

### - ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్ కామేపల్లిలో మట్టల ఆదివారం పండుగను క్రైస్తవ సోదరులు సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉపవాస దినాలలో గుడ్ ఫ్రైడే రాకను పురస్కరించుకొని పండుగను జరుపుకు న్నారు.స్థానిక ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మానుకొమ్మలతో గ్రామ పురవీధుల్లో, చర్చి చుట్టూ ప్రదక్షిణాలు కూడా చేశారు. మట్టల ఆదివారం విశిష్టతను కారేపల్లి విచారణ గురువులు ఫాదర్ వినయ్ సారధ్యంలో బ్రదర్ కార్తీక్ వివరించి జీసస్ సందేశాన్ని ఈ సందర్భంగా వివరించి క్రైస్తవ సోదరులను చైతన్య పరిచారు.లోక రక్షకుడై న ఏసుక్రీస్తు సందేశానికి అనుగుణంగా సత్ప్రవర్తనతో క్రైస్తవ సోదరులు నడుచుకో వాలని కోరారు.ఈ పండుగలో పంతులు శీలపాక వీరభద్రం,శీ లపాక శేషయ్య,శీలపాక మహే ష్,మార్కపూడి రాంబాబు,బు ట్టి గోపి, బుట్టి ప్రభాకర్, పిడమ ర్తి ఉపేంద్రమ్మ,ఎస్.సత్యవతి,మాగంటి నాగమణి,శీలపాక మాధవి,సునీత, అచ్చమ్మ, తేలూరి కురపమ్మ, సైదమ్మ, కురం రాంబాయమ్మ, మేదర లక్ష్మీ, దొడ్డిగర్ల ఆరోగ్యం, చిప్ప లవల్లి మంగతాయి, నాగలక్ష్మి, కీర్తి, ప్రియాంక, నిరీష, ప్రనూష, స్వరూప, మానస, ప్రమీల,వీరమ్మ,చిప్పలపల్లి బన్నీ తదితరు లు పాల్గొన్నారు..

## జూన్ 8న మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలు

మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలను జూన్ 8వ తేదీన జరపాలని అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయించారు. ఆదివారం సాయంత్రం మధిర టీవీ ఏం పాఠశాలలో స్వర్ణోత్సవాల ఆఖరి సన్నాహ సమావేశాలు జరిగాయి . ఈ సమావేశానికి సుమారు సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని చివరి సమావేశంగా భావించి. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1970 పూర్వ విద్యార్థుల నుండి ప్రస్తుతం చదివే విద్యార్థుల వరకు ఈ స్వర్ణోత్సవాల్లో విజయవంతం చేయాలని కోరారు....



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

-వరదలతో దెబ్బతిన్న కాలువల మరమ్మత్తులు
-వేసవి ముగిసేలోగా కాలువ పూడికతీత
-కాలువలు ఆధునికరణ చేపట్టాలి
-చివరి భూములకు అందించేలా చర్యలు
-రైతుల ప్రయోజనాలే ముఖ్యం
-ప్రతి ఎకరాకు సాగునీరే సీఎం రేవంత్ లక్ష్యం....
-వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల
-యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మత్తులు
-ఎన్ఎస్పి సిఈ రమేష్ కు మంత్రి తుమ్మల ఆదేశం



ఖమ్మం (సూర్య బ్యూరో):
రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని, రైతు అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ కెనాల్ ఆధునికరణ, మరమ్మత్తులు, తదితర అంశాలపై సూర్యాపేట ఖమ్మం సి రమేష్ బాబు తో మంత్రి తుమ్మల మాట్లాడారు. గత ఆగస్టు నెలలో వచ్చిన అకాల వర్షాలు వరదలకు కాలవలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మే నెల ఆఖరి వరకు కాలువల ఆధునికరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం నీరందించేలా పటిష్ట ప్రణాళికలతో నాణ్యత ప్రమాణాలు పాటించేలా మరమ్మత్తులు ఆధునికరణ చేయాలని సూచించారు. అకాల వర్షాలు వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కాలువలను పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన అన్నిచోట్ల మరమ్మత్తులు, ఆధునికరణ, కాలువ కట్టల బలోపేతం, బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు.

**రైతు ప్రయోజనాలకు పెద్దపీట...**

గత ఏడాది వచ్చిన అకాల వర్షాలు వరదలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక కాలువలు చెరువుల గండ్లు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలలో భాగంగా ఆయా కాలువల మరమ్మత్తులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రధాన వనరుగా ఉన్న ఎన్ఎస్పి కాలువల ద్వారా చివరి భూములకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం సాగునీటిని విడుదల చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పలుగుల మరమ్మత్తులు ఆధునికరణ చేయాలన్నారు. రైతు ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

**ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం....**

తెలంగాణను పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బీడు భూముల లేని తెలంగాణగా మార్చేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. చివరి ఆయకట్టు భూములకు సైతం సకాలంలో నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ చివరి ఎకరాకు నీరు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

**దేశానికే తలమానికంగా తెలంగాణ....**

తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. తెలంగాణ పంట ఉత్పత్తులలో ధాన్యాగారంగా నిలుస్తుందని వెల్లడించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు నెలవుగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని పేర్కొన్నారు. రైతు ఇంట సిరులు కురిపించేలా ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు.

**నాణ్యతలో రాజీలేదు....**

నాణ్యత పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా పనిచేయాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. సరైన సమయంలో నాణ్యత ప్రమాణాలతో పనులు సజావుగా చేపట్టాలన్నారు. ఇది నిర్వహణలో అలసత్వం లేకుండా సమన్వయంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టె రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు విత్తనాలు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

# అకాల వర్షం..... అపార నష్టం


-ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

-తడిసిన ధాన్యం, మిర్చి ,-నేల రాలిన మామిడి కాయలు



ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 13:
ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి ఎపెద్ద ఎత్తున గాలిదుమారంతో భారీ వడగళ్ల వాన కురిసింది. ఖమ్మం నగరంలో దాదాపుఅర్ధగంట సేపు వడగళ్లవాన పడింది. రాత్రి ఏడున్నర గంటల సమయంలో ఒక్కసారి వాతావరణంచల్లబడి, ఉరుములు,మెరుపులతో పెద్ద ఎత్తున వడగళ్ల వాన పడింది. ఖమ్మం నగరంతోపాటుకల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా అకాల వర్షం కురిసింది.దీంతో కల్లాల్లో, పంటపొలాల్లో కోసి ఉంచిన వరి తడిసి, భారీగానే నష్టం వాటిల్లినట్లుతెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కల్లూరులో సాయంత్రం ఆరున్నర గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసినట్లుసమాచారం. అకాల వర్షానికి వరి, మిరప రైతులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కోసిన వరిధాన్యం, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసింది. మిర్చి కూడా తడిసింది. వర్షంనుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. అయినప్పటికీ పంటతడిసిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి, పండించిన పంటచేతికొచ్చి,అమ్ముకుందామనుకున్న సమయంలో కళ్లముందే పంట ఆగం కావడంతోకన్నీరు మున్నీరవు తున్నారు. ఇదిలా ఉంటే సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు ప్రాంతాల్లో గాలిదుమారానికి మామిడి తోటలు కూడా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వచ్చిన గాలి.దుమారానికి పెద్ద ఎత్తున కాయ రాలి నష్టపోయిన మామిడి తోటలకు తాజాగా కురిసిన అకాల వర్షం మరింత నష్టం చేకూర్చిందం టున్నారు. చాలాచోట్ల వర్షానికి మామిడి కాయలు రాలయ్యా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అకాల వర్షం వల్ల కల్లాల్లో ధాన్యం తడిసి నష్టం వాటిల్లిందంటున్నారు. ప్రభుత్వం స్పందించి, వెంటనే పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





# అడ్వకేట్ బిల్లుపై లోక్సభలో చర్చిస్తా

-న్యాయవాదులకు ఎంపి రఘురామిరెడ్డి హామీ
-న్యాయవాదుల సమస్యలపై ఎంపికి దిలీప్ నేతృత్వంలో వినతిపత్రం



ఖమ్మం, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 13 :
త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో అడ్వకేట్ప్రొటక్షన్ ( అమెండమెంట్) బిల్లు పై చర్చ లేవనెత్తుతానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులురఘురామిరెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారు.బిల్లు ను సవరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీనియర్ న్యాయవాది తాళ్లూరి దిలీప్నేతృత్వంలో ఆదివారం రాత్రి ఖమ్మంలో ఎంపిని కలిసి, వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంపీసానుకూలంగా స్పందించి, ఇందుకు సంబంధించి వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. న్యాయవాది చట్టం బిల్లు లో ఉన్న లోపాలను సరిచేసి, న్యాయవాదులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలోకోరారు. 2021లో సుమారు 1900 మంది న్యాయవాదులు నోటరీ కోసం దరఖాస్తుచేసు కున్నారని, ఇప్పటివరకు ఇంటర్వ్యూలకు పిలవలేదని ఎంపి దృష్టికి తీసుకెళ్ళారు. అలాగే41 సీఆర్పీసి సెక్షన్ను సంబంధించి అరనేష్ కుమార్ జడ్జిమెంట్ను సవరించి, బాధితుల హక్కులను కాపాడే విధంగా లోక్ సభలో చర్చించి న్యాయం చేయాలని న్యాయవాదులు వినతిపత్రంలో ఎంపీని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎంపీని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాది పసుపులేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పరామర్శ



ఖమ్మం రూరల్: సూర్య ప్రతినిధి
మండలంలోని గోళ్లపాడు గ్రామంలో శాబాదు సత్యనారాయణ రెడ్డి చనిపోగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కాచిరాజు గూడెం గ్రామంలో గుడిసుట్ల చిన్నలాలయ్య మరణించగా... వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, గుడిసుట్ల వెంకటేశ్వర్లు, నరసింహారావు, బోసు రెడ్డి, ఇడప నరసింహారావు, వెంకటరెడ్డి, ఉపేందర్, సంపెట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై విరిగిపడిన భారీ వృక్షాలు

– 10 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
పెనుబల్లి మండలంలో గాలి బీభత్సం సృష్టించింది. మండలంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా గాలి దుమారంతో పలుచోట్ల చెట్లు విరిగి పడ్డాయి. కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ కి తీవ్ర అంతరాయం కలిగింది. టేకులపల్లి గ్రామం వద్ద రహదారిపై గాలి బీభత్సానికి చెట్లు విరిగి రోడ్డుకి అడ్డంగా పడటంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. ఇరువైపులా సుమారు గంటకు పైగా 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. వియ్యం బంజర పోలీసులు రోడ్డుపై పడిపోయిన చెట్లను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

# నేడు జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ జనరల్, ఎస్ మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా సోమవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహిస్తున్న సందర్బంగా జన సమీకరణ కొరకు వివిధ వార్డులు, బస్తీలు తిరుగుతూ, ఆహ్వాన పత్రికలు, కరపత్రాలు పంచిపెట్టారు. జయంతి ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావలసినదిగా కోరుతూ పాత కొత్తగూడెం, మథుర బస్తి, సన్యాసి బస్తి, రామాటాకీస్ బస్తి కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య,జిల్లా అధ్యక్షులు సబ్బారపు నాగేందర్ (బుస్సి ),నాయకులు కృష్ణ, బర్ల రాధ పుట్టి సుజాత,బి. తమ్మారావు, వెంకటమ్మ, కాసులమ్మ, మంజు, నాగవేణి కేశమ్మ, పార్వతి, సావిత్రి, బి. శ్రీనివాస్, బి. తమ్మారావు, ఆర్ల మల్లేష్త, రేగాని బుల్లి, సోను, మహేష్ఠి తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పైనుండి పడి యువకుడికి తీవ్ర గాయాలు



ఆళ్ళపల్లి సూర్య(మేజర్ న్యూస్) – తాటి చెట్టు పైనుండి జారిపడి యువకుడు తీవ్ర గాయాలు పాలైన ఘటన మండల పరిధిలోని పాతూరు పంచాయతీ చెలగట్ట గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెలగట్ట గ్రామానికి చెందిన ఈసంబక్కయ్య కుమారుడు ఈసం కిరణ్ (23) తాటికల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు కాలు జారడంతో క్రిందపడి కుడికాలు విరిగిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు 108కు సమాచారం అందించగా హుటాహుటిన 108 సిబ్బంది ఘటన స్థలికి చేరుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలకు తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# శనగరపు కుమార్ ను సన్మానించిన ఐఎన్టీయూసీ బృందం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ మార్చి 31న పదవి విరమణ పొందిన శనగరపు కుమార్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస సవేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ పాల్గొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శనగరపు కుమార్ అండర్ గ్రౌండ్ నందు బదిలీ పిల్లర్,గా ఎం.జె.డబ్ల్యూ, గా, కోల్ కట్టర్ గాపనిచేస్తూ అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ సర్ఫేస్ పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేయడం జరిగిందన్నారు. వారు ఎంతో అన్యోన్యంగా ఉద్యోగులతో కలిసిమెలిసి ఉండి, డిపార్ట్మెంట్ లో ఎవరికీ ఏ సాయం కావాలన్నా ముందుండి వారు సహాయ సహకారాలు అందించేవారన్నారు. రిటైర్డ్ అయినా సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితం గడపాలని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బి రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీ సెంట్రల్ మెంబర్స్, ఎం కొమురయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె. నటరాజ్, నాయకులు కలవాల శ్రీనివాస్, వై శంకర్ రావు, సాంబమూర్తి, భరత్, పోశం శ్రీనివాస్, గోవర్ధన్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీ పొడిగించాలి

కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–: రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీ ముగియనుండగా... పలువురు నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఈ స్కీమ్ కి అప్లై చేద్దామంటే పలుమార్లు సర్వే డౌన్ అవుతుందని, ఒక్కొక్కరికి గంటల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వ కార్యాలయాలు సోమవారం వరకు సెలవులు ఉండగా... ఎంతోమంది కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పెండింగ్ లోనే ఉన్నాయని చెప్పాలి. అప్లై చేస్కొని వారు ఇంకా చాలామంది ఉన్నందున చివరి తేదీని పొడిగించాలని నిరుద్యోగ యువత కోరుతున్నారు.

# వనజీవి రామయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

-వనజీవి ఆశయాలను కొనసాగించాలి

-ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్

-వనజీవి రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించిన రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– హరిత ప్రేమికుడు, పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివ దేహానికి ఆదివారం ఖమ్మంలోని పిఎదులాపురం మున్సిపాలిటీలో ఐఎన్టియుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నివాళులు అర్పించి సంతాపం తెలిపారు . వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని చెలియజేశారు. వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె గౌస్, అన్నం శ్రీనివాస రావు,మల్లికార్జున్, మధు, షాంశీర్, కె ఎన్. రాజశేఖర్, మస్తాన్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 నుండి 20 వరకు ఇల్లందులో అగ్నిమాపక వారోత్సవాలు

**– ఇల్లందు అగ్నిమాపక దళాధికారి ఎం. నవీన్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను జరుపుకుంటున్నట్లు ఇల్లందు అగ్నిమాపక దళాధికారి ఎం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇల్లందు డిఎస్పి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ ఎస్సై డి సందీప్ కుమార్ పాల్గొంటున్నారని తెలిపారు, అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆదివారం నాడు డిఎస్పి ఆవిష్కరించారు.




# మండలంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ వేడుకలు

-ఈత మట్టలకు పూలతో ప్రదర్శన నిర్వహించిన క్రైస్తవ భక్తులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని ఆర్ సి ఎం,సి ఎస్ ఐ పలు చర్చుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ భక్తులు కర్జురా,కొబ్బరి,ఈత మట్టలకు పూలను అమర్చి వాటిని చేతబూని ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. దావీదు తనయ హొసన్నా యూదుల రాజా హొసన్నా అంటూ ఏసు క్రీస్తు మహిమలను కొనియాడుతూ పాటలు పాడుతూ మట్టల ఆదివారం పండగ కార్యక్రమం లొ పాల్గొన్నారు. అనంతరం చర్చ్ ల్లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనా కార్య క్రమాలను స్థానిక ఆర్ సి ఎం చర్చి కాపరి ఫాదర్ శౌరి బందనాథం,సి ఎస్ ఐ ఫాస్ట్ రేట్ చైర్మన్ రెవరెండ్ చిలుకూరి సామెల్ బైబిల్ వాక్య సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్య క్రమంలో కన్యా స్త్రీలు,సంఘ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో నేడు అయ్యప్ప స్వామి విషూ పర్వదినం

**– ఆలయ చైర్మన్ గందే సదానందం**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్రంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో నేడు అయ్యప్ప స్వామి విఘూ పర్వదినం సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పాలకవర్గ చైర్మన్ గందే సదానందం తెలిపారు. ఉదయం 5 గంటలకు పంచామృతాభిషేకాలు, 6 గంటలకు గణపతి హోమం. 9:30 నిమిషములకు స్వామివారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శ్రీ ప్రదీప్ శర్మ గురు స్వామి వారిచే నిర్వహించబడునని సదానందం తెలిపారు. అదేవిధంగా భజన కార్యక్రమం నగేష్ గురుస్వామి కోటి గురుస్వామి చారి గురుస్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని, అనంతరం12 గంటల 30 నిమిషములకు స్వాములకు భక్తులకు తీర్థ ప్రసాదములు, అన్నప్రసాదం వితరణ కార్యక్రమం జరుపబడునని ఆయన తెలిపారు.

# బొగ్గుట్ట ను కాపాడాలి

**– సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్**




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణికి పుట్టినిల్లు అయిన బొగ్గుటను కాపాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. అదేవిధంగా వికే–7 ఓసి, సత్తుపల్లి ఓసి–3, పూసపల్లి, కోయ గూడెం పిట్ 3 ప్రాజెక్టు లకు పూర్తి స్థాయి అనుమతులు వెంటనే తేవాలని, సింగరేణి సంస్థ ద్వారానే బొగ్గు వేలుకి తీయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు జే కే 5 ఓపెన్ కాస్ట్ లో జరిగిన పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడారు. సింగరేణి నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు వేగం పెంచాలన్నారు.సింగరేణి ఖాళీ స్థలాలను కాజేయటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తున్నదని, ఇల్లందు సింగరేణి స్థలాలను ఇక్కడ ఉన్న సింగరేణి కార్మికులకు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చాలని అన్నారు. పరిస్థితుల్లో కోయగూడెం ఓసి త్రీ బ్లాకు 1/70 యాక్ట్ లో ఉన్నదని, అది చేపట్టడానికి కేవలం ట్రైబల్ సొసైటీలు లేదా, ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కానీ చేపట్టడానికి మాత్రమే అవకాశం ఉందని అన్నారు. దీనిపై కోర్టులో కూడా కేసు నడుస్తుందని, అట్టి బ్లాక్ కు ఉన్న ఆటంకాలు తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తుందని,చట్ట ప్రకారం ఆ బ్లాకు మనకే వచ్చే అవకాశం ఉందని,కాబట్టి సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఆయా బ్లాకుల ను సింగరేణికి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.నైనీ ప్రాజెక్టు, పూసపల్లి ఓసి, వీకే సెవెన్ ఓసి లకు పర్మిషన్లు వెంటనే వచ్చేందుకు చొరవ చూపాలని, పూసపల్లి ఓసి లో బొగ్గు వెలికితీత పనులు సింగరేణి పర్మినెంట్ కార్మికుల ద్వారానే వెంటనే చేపట్టాలని అన్నారు.జెన్కో ట్రాన్స్కో వారు బకాయి పడ్డ రూ 35 వేల కోట్లను రాబట్టి సింగరేణి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి వెంటనే ప్రయత్నం చేయాలని, సింగరేణిలో ప్రైవేటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ని, సెక్యూరిటీ ఆఫీసర్ని ఇన్చార్జిగా సింగరేణికి యజమాన్యము పెట్టాలని చూస్తుందన్నారు. 137 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణికి ఇది ఏ మాత్రం సమంజసం కాదని,ప్రైవేట్ వారు సింగరేణి పై ఆదిపత్యము సరైనది కాదని, అలాగే ఫైనాన్స్ విషయంలో కూడా వారి జోక్యం అంత సమంజసమైనది కాదని,అవసరమనుకుంటే సలహాదారులుగా నియమించుకోవచ్చు కానీ అడ్మినిస్ట్రేషన్లు ప్రత్యక్ష జోక్యం ప్రైవేటు వారికి ఇస్తే సంస్థకు తీవ్ర నష్టం కలుగుతుంది కాబట్టి అట్లాంటి చర్యలను మానుకోవాలని తెలిపారు. ఇంటర్నల్ మరియు ఎక్స్టర్నల్ పరీక్షలు నిర్వహించి పోస్టింగ్ ఇచ్చేటప్పుడు ట్రాన్స్పరెంట్ గా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఇల్లందు లో ఉన్న కార్మికులందరూ సీనియర్ కార్మికులు వారిని బదిలీ చేయొద్దని పూసపల్లి పర్మిషన్ వచ్చే లాగా అ ది, కా ం ు ల ు , య ా జ వ ా న్య ం ఎమ్మెల్యే,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫారెస్ట్ ,ఎన్విరాన్ మెంట్ విభాగాలపై వత్తిడి పెట్టీ అనుమతులు వెంటనే తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసహాయకార్యదర్శి అబ్దుల్ నబి , తాళ్లూరి కృష్ణ, ఎం డి అబ్బాస్, రఘు ,రామ్ భరోస్, మోహన్, కిరణ్, సురేష్, రాజమొగిలి, సోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో భర్తీ కొరకు అంతర్గత అభ్యర్ధులకు వ్రాత పరీక్ష



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న బయో కెమిస్ట్(ఈ1–గ్రేడ్),జమేదార్(టి,ఎస్ గ్రేడ్ ఈ) పోస్టులను అంతర్గత అభ్యర్ధులతో భర్తీ చేయుటకు సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో ఆదివారము వ్రాత పరీక్ష నిర్వహించారు. బయో కెమిస్ట్(ఈ1–గ్రేడ్) '1' ఖాళీ కు గాను అర్హులయిన '9' మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '9' మంది అభ్యర్ధులు హాజరయ్యారు. జమేదార్(టి,ఎస్ గ్రేడ్ ,ఈ) '26' ఖాళీలకు గాను అర్హులయిన '77' మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ' 70' మంది అభ్యర్ధులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది.సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్, ఆర్సి బెనెడిట్ట్ నికోలస్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం ఆన్ లైన్ గడువు పొడిగించాలి

**–పనిచేయని ఆన్లైన్ సర్వర్**
**–పథకం పట్ల అవగాహన కల్పించటంలో అధికారుల నిర్లక్ష్యం**
**–నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం**
**–మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్ చేసుకునేందుకు గడువు తేదీని పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వెబ్ సైట్ పనిచేయకపోవడంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకుంటున్న దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆన్లైన్ సక్రమంగా పనిచేయని కారణంగా వేల సంఖ్యలో దరఖాస్తుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని, కావున ప్రభుత్వం వెంటనే ఆన్లైన్ గడువును పొడిగించాలని కోరారు. పథకం పట్ల దరఖాస్తుదారులకు సరైన అవగాహన లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడం లేదని, రాజీవ్ యువ వికాసం పథకం పట్ల అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మండిపడ్డారు. అధికారుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారే అవకాశం ఉందని, తద్వారా ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని కావున తక్షణమే ఆన్లైన్ గడువు పెంచడంతోపాటు, ప్రజలకు ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయి.

**-కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి.**
**-పేదవర్గాలే సిపిఐకి బలం.**
**-పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ.**
**-సిపిఐ శత వసంతోత్సవాలు పార్టీ విస్తరణకు దోహదపడాలి**
**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**
**-పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ.**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయినీ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం రాత్రి పట్టణ పరిధిలోని సీతారామపట్నం, గొల్లగూడెం సీపీఐ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలగా పాల్వంచ మున్సిపాలిటీకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది, ఈ నేపథ్యంలోనే స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టు పట్టి కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని, రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలినీ కోరారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, వర్క్ అజిత్, ఎల్లబోయిన నరసయ్య, లింగం సత్యనారాయణ, అల్లి పున్నయ్య, బిల్లా రంగయ్య, జయమ్మ, నాగమణి, కృష్ణవేణి, భవాని, దానయ్య, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, రాంబాబు, వినోద్, దుర్గాప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సీతారామపట్నం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా తంతనపల్లి వెంకన్న, సహాయ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ తో పాటు 15 మందితో, గొల్లగూడెం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా ఎల్లబోయిన రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా చింతల రామకృష్ణ, బండారి భాస్కర్ 19 మందితో నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.